భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం
తెలుగు దినపత్రిక
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 30 ఆదివారం , మార్చి 01 , 2026 , పేజీలు - 8 + 8 వెల : 1 /-

- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..

మిగతా2లో...

## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో

# భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు

- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి





**కాకినాడ,ఫిబ్రవరి 28 :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన

మిగతా2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి


- టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా..?
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని

మిగతా2లో...

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది.

మిగతా2లో...

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

- ప్రారంభించిన ప్రధాని మోదీ



**రాజస్థాన్,ఫిబ్రవరి 28 :** దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్ లోని అజ్మేర్‌లో నగరంలో ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యం గా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో

మిగతా2లో...

## కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై

మిగతా2లో...

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్




## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ధి
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

మిగతా2లో...

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించు కోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**


**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**




**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికె ట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగనున్న ది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిట ళు ,, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండను న్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది**

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**వాషింగ్టన్,ఫిబ్రవరి 28 :** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'ఆపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.




# వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్‌వి మాధవ్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం – గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# పామాయిల్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు.

PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF
BHAVISHYAT PRAJA PALANA
FORM IV

| | | |
|---|---|---|
| 1. | Place Of Publication | : RANGAREDDY |
| 2. | Periodicity of the Publication | : DAILY |
| 3. | Printer Name | : RACHANA POTHUGANTI |
| | Nationality | : HINDU – INDIAN |
| | Address | : G2, TSR NIVAS, ROAD NO.4, HARIPURI COLONY, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA- 500035 |
| 4. | Publisher Name | : CHITLA DIVYA |
| | Nationality | : INDIAN |
| | Address | : H NO 177/P, FLAT NO 402, 4TH FLOOR, ANJAMMA RESIDENCY, NEAR YOGA CIRCLE, PUPPALAGUDA, MANIKONDA, RANGAREDDY, TELANGANA - 500089. |
| 5. | Editor's Name | : CHITLA DIVYA |
| | Nationality | : INDIAN |
| | Address | : H NO 177/P, FLAT NO 402, 4TH FLOOR, ANJAMMA RESIDENCY, NEAR YOGA CIRCLE, PUPPALAGUDA, MANIKONDA, RANGAREDDY, TELANGANA - 500089. |
| 6. | Name And Address Of | : CHITLA DIVYA |
| | Ownership Individuals Who Own The Newspaper Address | : H NO 177/P, FLAT NO 402, 4TH FLOOR, ANJAMMA RESIDENCY, NEAR YOGA CIRCLE, PUPPALAGUDA, MANIKONDA, RANGAREDDY, TELANGANA - 500089. |

I, CHITLA DIVYA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
CHITLA DIVYA
PUBLISHER

Place: RANGAREDDY
Date: 01-03-2026

## కల్తీ పాల ఘటన.. ఎనిమిది మంది పరిస్థితి ఆందోళనకరం



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 28:** రాజమహేంద్రవరంలో జరిగిన కల్తీ పాల ఘటనలో బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 15 మంది బాధితులు ఇంకా చికిత్స పొందుతున్నారు. వీరిలో ఎనిమిది మంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అలాగే 11 మందికి వెంటిలేటర్‌పై వైద్యులు డయాలసిస్ చేస్తున్నారు. బాధితులకు మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు (శనివారం) రాజమహేంద్రవరానికి వస్తున్నారు. కిమ్స్, అపోలో, ఏఐజీ వంటి ప్రముఖ ఆసుపత్రుల నుంచి నిపుణులు రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారువిశాఖపట్నం నుంచి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవి రాజ్ సూచనల మేరకు ముంబై నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ఇంజెక్షన్లతో పదిమంది బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు హెల్త్ బులిటిన్‌లో వెల్లడైంది. పాల వ్యాపారి గణేష్ నుంచి పాలు కొనుగోలు చేసిన 110 ఇళ్లలో 302 మంది ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది సమీక్షిస్తున్నారు. ఈనెల 15న వ్యాపారి గణేశ్వరరావు సరఫరా చేసిన పాలలో ఇథలీన్ గ్లైకాల్ రసాయనం కలిసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కల్తీ పాలు తాగిన వారిలో యూరిన్ బంద్ కావడంతో అనూరియా వ్యాధి నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## డిప్యూటీ సీఎం పవన్ కారు ధ్వంసం ఘటన.. అధికారులపై చర్యలు



**గుంటూరు, ఫిబ్రవరి 28:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంలోకి (శుక్రవారం) ఓ వ్యక్తి చొరబడి కారును ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఘటనకు భద్రతా వైఫల్యమే ప్రధాన కారణమని ప్రాథ మిక దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో భద్రతా విభాగం నుంచి ఐదుగురిని వెనక్కి పంపింది. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.పెంటారా వుతో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను మాతృ విభాగంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇంతకీ ఏం జరిగిందంటే..?మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంతోపాటు పవన్ కల్యాణ్ నివాసం ఒకే చోట ఉంటాయి. శుక్రవారం ఉదయం ఈ ప్రాంగణంలోకి ఓ వ్యక్తి ప్రవేశించాడు. ఈ విషయాన్ని కార్యాలయ సిబ్బంది ఒకరు గమనించి.. అతడిని ఆపే ప్రయత్నం చేశారు. అంతలో ఆ వ్యక్తి బయటకు పరుగుతీసి.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని వాహనం అద్దాలను ధ్వంసం చేశాడు. అతడిని వెంటనే భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.పోలీసుల విచారణలో నిందితుడు పొంతన లేని సమాధానాలు చెప్పాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి పేరు నారద నీలాద్రి అని పోలీసులు తెలిపారు. అతడి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఖాజూరుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. భద్రతా వైఫల్యం కారణంగానే ఈ దాడి జరిగినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్న వారిపై చర్యలు తీసుకున్నారు.

## ఏపీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్.. ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**విజయనగరం, ఫిబ్రవరి 28:** చీపురుపల్లి సీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. (శనివారం) చీపురుపల్లి చేరుకున్న సీఎంకు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సీహెచ్‌సీకి వెళ్లి.. అక్కడ విద్యార్థినిలతో ముచ్చటించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని వివరించారు. సీఎం సమక్షంలో 14 ఏళ్ల లోపు విద్యార్థినిలకు ఏఎన్ఎమ్‌లు వ్యాక్సిన్ వేశారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉపయోగాల గురించి విద్యార్థినిలకు వివరించి చెప్పారు సీఎం. క్యాన్సర్ రాకుండా రక్షణ కోసమే ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంజీవని కార్యక్రమంలో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డుల్లో వ్యాక్సినేషన్ డేటాను నమోదు చేయాలని సీఎం సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.

## తానా సేవలు అభినందనీయం: యార్లగడ్డ వెంకటరావు




**కృష్ణా జిల్లా, ఫిబ్రవరి 28 :** తానా సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు వ్యాఖ్యానించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సహాయంగా 'రైతు కోసం' కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం -- పొనుకుమాడు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.10 లక్షల విలువైన బ్యాటరీ ఆధారిత వ్యవసాయ స్ప్రేయర్లు, టార్పాలిన్‌లను 350 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు ఇక్కడి రైతుల కోసం ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తానా సంస్థ చేస్తున్న సేవలను యార్లగడ్డ వెంకటరావు ప్రశంసించారు.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా చీఫ్ జస్టిస్‌గా లిసా గిల్ పేరు సిఫార్సు




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తొలిసారి ఓ మహిళా న్యాయమూర్తి రాబోతున్నారు. హైకోర్టు తదుపరి సీజే (ప్రధాన న్యాయమూర్తి)గా జస్టిస్ లిసా గిల్ రానున్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం సమావేశమై.. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గిల్ పేరును కేంద్రానికి సిఫార్సు చేసింది. కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపితే.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ రికార్డు సృష్టించనున్నారు. ప్రస్తుత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పదవీకాలం ఏప్రిల్ 24తో ముగియనుంది. జస్టిస్ లిసా గిల్‌ను ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రెండు నెలలు ముందుగానే బదిలీ చేయాలని కొలీజియం నిర్ణయం తీసుకుంది. జస్టిస్ లిసా గిల్ ప్రస్తుత ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల నుంచి వైదొలిగిన మరుసటిరోజు నుంచి సీజేగా ప్రతిపాదిస్తూ సుప్రీం కోర్టు కొలీజయం సిఫార్సు చేసింది. లిసా గిల్ ప్రస్తుతం పంజాబ్-హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా (సీనియార్టీ పరంగా మూడోస్థానంలో) ఉన్నారు.లిసా గిల్ స్వస్థలం చండీగఢ్. ఆమె కార్మెల్ కాన్వెంట్‌లో చదివారు. అనంతరం హ్యూమానిటీస్‌లో డిగ్రీ పూర్తి చేశారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేసిన లిసా గిల్.. 1990లో లాయర్‌గా పేరు నమోదు చేసుకొని, పంజాబ్-హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2014 మార్చి 31న లిసా గిల్ పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇప్పుడు అక్కడి నుంచి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాబోతున్నారు.ఏపీ హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వెళ్లే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఆయన ప్రమోషన్‌పై సుప్రీం కోర్టుకు వెళితే.. ఆయన స్థానంలో ఏపీ హైకోర్టు సీజేగా లిసా గిల్ సీజేగా బాధ్యతలు చేపడతారు.సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుడుతూ.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టుల్లో ప్రస్తుత సీజే పదవీ విరమణ కాలం ముగియడానికి రెండు నెలల ముందే.. కొత్త న్యాయమూర్తిని నియమించాలని ప్రతిపాదించి ంది. న్యాయ పరిపాలన వ్యవస్థను బలోపేతంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సుప్రీం కోర్టు కొలీజియం ప్రతిపాదించిన వారిని రెండు నెలలకు ముందుగానే ఆయా హైకోర్టులకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. ఇలా చేయడం ద్వారా సీజేగా బాధ్యతలు చేపట్టేలోపు న్యాయమూర్తి ఆ హైకోర్టు వాతావరణానికి అలవాటు పడతారని చెబుతున్నారు. అందుకే జస్టిస్ లిసా గిల్‌ను ముందు ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీ చేసి.. ప్రస్తుత సీజే పదవీ విరమణ తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా ఆమె బాధ్యతలు చేపట్టేలా కొత్త విధానానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు.

## గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లే రైతుల కోసం.. టిఫిన్, భోజనం పూర్తిగా ఉచితం



ఆసియాలోనే అతి పెద్దైన గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లే రైతులకు యాజమాన్యం తీపికబురు చెప్పింది. అన్నదాతల కోసం ఉచిత భోజనం పథకాన్ని ప్రారంభించారు. మిర్చి యార్డ్ ఛైర్మన్ కుర్రా అప్పారావు, కార్యదర్శి చంద్రిక ఉచిత భోజనాన్ని .. రైతులకు స్వయంగా వడ్డించారు. తెలుగు రాష్ట్రాల నుంచి గుంటూరు మిర్చి యార్డుకు ప్రతి రోజూ వందలాదిమంది రైతులు వస్తుంటారు. వారందరు భోజనం విషయంలో ఇబ్బంది పడకుండా ఈ ఉచిత భోజన సదుపాయం కల్పించారు. భోజనంతో పాటుగా టిఫిన్ కూడా అందిస్తున్నారు. రైతులకు అందించే ఆహారం విషయంలో రాజీపడేది లేదని.. ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తామంటున్నారు. మిర్చియార్డులో ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నందుకు రైతులు ఆనందం వ్యక్తం చేశారుగుంటూరు మిర్చియార్డు ఆసియాలోనే పెద్దది.. ప్రతీ ఏటా రూ.10 వేల కోట్లకు పైనే లావాదేవీలు జరుగుతాయని అంచనాలు ఉన్నాయి. భారీ విక్రయాలు జరుగుతున్నాయి.. ఏడాదికి దాదాపు 2 కోట్లు బస్తాలు యార్డుకు వస్తాయ. ఈ మిర్చి యార్డు ద్వారా 30 వేల మంది ఉపాధి పొందుతున్నారనంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. యార్డులో బస్తాలు దించేందుకు, తూకం వేసేందుకు లారీల్లోకి లోడ్‌తో పాటుగా అన్‌లోడ్ చేయడం, కోల్డ్ స్టోరేజ్‌కు తరలించడం.. ఇలా స్థానికులు ఎన్నో పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. లారీల యజమానులు సరుకు రవాణా, డ్రైవర్లకు ఉపాధి పొందుతారు. యార్డు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంకులు ఇలా ఎంతోమంది ఉన్నారు.రైతుల కోసం ఉచితంగా భోజనం అందిస్తున్నామని.. ఓ మెనూను తయారు చేశామన్నారు గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు. భోజనం కూడా నాణ్యతగా ఉండేలా చూస్తున్నామన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు ఉడికించిన గడ్డు, పెరుగు అందిస్తామన్నారు మిర్చి యార్డు కార్యదర్శి చంద్రిక. రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటూ.. నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఏదైనా తప్పు జరిగితే చర్యలు తీసుకుంట ామన్నారు. మర్చి యార్డులో ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. బయట తినాలంటే కనీసం రూ.100 వరకు ఖర్చవుతుందని.. యార్డులో ఉచితంగా భోజనం అందిస్తే తమకు ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. ం వచ్చి భోజనం కోసం 2 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి పరిస్థితి ఉండేదన్నారు. ఇక సంతోషంగా యార్డులోనే తింటామన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం ఆఫీసులో భద్రతా వైఫల్యం.. ఐదుగురు సిబ్బందిపై వేటు.. అసలేం జరిగింది?



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయంలో చోటుచేసుకున్న తీవ్ర భద్రతా వైఫల్యం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం (డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్) లోకి ఒక గుర్తుతెలియని వ్యక్తి చొరబడి, అక్కడి వాహనాల అద్దాలను ధ్వంసం చేయడం సంచలనంగా మారింది. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. భద్రతలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఐదుగురు పోలీసు సిబ్బందిని అక్కడి నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.
భద్రతా వైఫల్యంపై కఠిన చర్యలుశుక్రవారం (ఫిబ్రవరి 27) మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ కార్యాలయంలోకి నీలాద్రి అనే వ్యక్తి అక్రమంగా ప్రవేశించాడు. పటిష్టమైన భద్రత ఉండే ఈ ప్రాంతంలోకి ఒక సామాన్యుడు అంత సులభంగా ఎలా ప్రవేశించాడనే అంశంపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా విభాగానికి చెందిన ఆర్ఐ పెంటారావుతో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను విధుల నుంచి తప్పించారు. వీరిని తక్షణమే తమ మాతృ విభాగంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉపముఖ్యమంత్రి వంటి అత్యున్నత స్థాయి నాయకుడి కార్యాలయం వద్ద ఇటువంటి నిర్లక్ష్యం తగదని హోం శాఖ స్పష్టం చేసింది.నిందితుడు ఎవరు? ఏం చేశాడు?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడి పేరు నీలాద్రి అని, అతను శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందినవాడని గుర్తించారు. పార్టీ ఆఫీసులోకి చొరబడిన నీలాద్రి, అక్కడే పార్క్ చేసి ఉన్న పవన్ కళ్యాణ్ కాన్వాయ్‌లోని వాహనాలపై దాడి చేశాడు. వాహనాల అద్దాలను ధ్వంసం చేయడంతో అక్కడున్న భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం నీలాద్రిని మంగళగిరి పోలీసులు రహస్యంగా విచారిస్తున్నారు. అతను ఎందుకు దాడి చేశాడు? దీని వెనుక ఎవరి ప్రోద్బలమైనా ఉందా? లేక మానసిక స్థితి సరిగ్గా లేక ఇలా చేశాడా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

## కాకినాడ బాణసంచా పేలుడు.. సహాయక చర్యలపై సీఎం ఆరా




**అమరావతి, ఫిబ్రవరి 28:** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ ప్రమాదంలో అధికారులతో సీఎం మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్‌లో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబుఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



**అనకాపల్లి జిల్లా, ఫిబ్రవరి 28:** రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్‌వ జీఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు.ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు.1750 మందికి ఉద్యోగాలు..రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.

# 'విశ్వగురువుపై అమెరికా అంచనాకు వచ్చేసింది' – పాక్‌కు ట్రంప్ మద్దతుపై కాంగ్రెస్ విమర్శలు

అఫ్గానిస్థాన్‌తో యుద్ధం చేస్తున్న పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తి మద్దతును ప్రకటించడం అనేది ప్రధాని మోదీ కౌగిలింతల దౌత్యానికి (హగ్లోమసీ) భారీ ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై అమెరికా పూర్తి అంచనాకు వచ్చిందంటూ పరోక్షంగా ప్రధాని మోదీపై విమర్శలు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇంఛార్జి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. ఒక వ్యక్తి (పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్) చేసిన వ్యాఖ్యల వల్లే 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిందని, ఇప్పుడు మళ్లీ అదే వ్యక్తిని ఆకాశానికి ఎత్తుతూ ప్రెసిడెంట్ ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమని ఆయన తెలిపారు. పాక్‌కు ఈవిధంగా అమెరికా మద్దతు లభిస్తుండటం అనేది, భారత సర్కారు హగ్లోమసీ విఫలమైందని నిరూపిస్తోందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు

"భారతదేశ వ్యూహాత్మక దౌత్యానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు. ఆయన పదేపదే పాకిస్థాన్‌కు మద్దతును ప్రకటిస్తున్నారు. పాక్‌కు వంతపాడుతూ వ్యాఖ్యలను చేస్తున్నారు. భారత్, పాకిస్థాన్‌లను ఒకేగాటన కట్టి మాట్లాడేందుకు ట్రంప్ యత్నిస్తున్నారు. భారత ప్రధాని మోదీ తన పరిచయాలు, ప్రభావంతో అవార్డులను పొందొచ్చు కానీ, వాస్తవమేంటో అందరికీ తెలిసిపోయింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై ప్రపంచం అసలు అంచనాకు వచ్చేసింది. ప్రత్యేకించి అమెరికా, ఈవిషయంలో ఫుల్ క్లారిటీకి వచ్చింది" అని జైరాం రమేశ్ కామెంట్స్ చేశారు.ఏకపక్ష ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తల ఊపింది"అమెరికాతో భారత ప్రభుత్వం ఆర్థిక



దౌత్యం కూడా తీవ్రంగా విఫలమైంది. అందుకే ఏకపక్షంగా అమెరికా డిసైడ్ చేసిన వాణిజ్య ఒప్పందానికి మోదీ సర్కారు తల ఊపాల్సి వచ్చింది. ఇందులో అమెరికాకు భారత్ పెద్దపెద్ద హామీలను ఇచ్చింది. ప్రత్యేకించి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటామని మోదీ సర్కారు మాట ఇచ్చింది. ఇక ఇదే సమయంలో భారత్ నుంచి వస్తు,సేవలను దిగుమతి చేసుకునే విషయంలో అమెరికా అరకొర హామీలనే ఇచ్చింది. ఈ ట్రేడ్ డీల్ ఖరారైన మరుసటి రోజే, భారత్ నుంచి అమెరికాకు వెళ్లిన సోలార్ మాడ్యూల్స్‌పై అమెరికా ఏకంగా 125.87 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది" అని జైరాం రమేశ్ ఆరోపించారు.పాక్‌పై ట్రంప్ తాజా ప్రశంసలివీ

గురువారం (ఫిబ్రవరి 26) రాత్రి నుంచి పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య జరుగుతున్న భీకర సైనిక ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు మీరు ప్రయత్నిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పకుండా ఈ యుద్ధాన్ని ఆపేందుకు ట్రై చేస్తానన్నారు. కానీ తాను పాకిస్థాన్ పక్షాన నిలుస్తానని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు గొప్ప ప్రధానమంత్రి, గొప్ప ఆర్మీ చీఫ్ ఉన్నారని ట్రంప్ కొనియాడారు. వాళ్లిద్దరినీ తాను నిజంగా గౌరవిస్తానని తేల్చి చెప్పారు. పాక్‌లో షెహబాజ్ షరీఫ్, ఆసిమ్ మునీర్ చాలా బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారుపాకిస్థాన్ ఎ అఫ్గానిస్థాన్ వార్ఫిబ్రవరి 22న అఫ్గానిస్థాన్‌లోని నాన్ గర్హర్, పక్‌టీకా ప్రావిన్స్‌లపై పాక్ వైమానిక దాడులు చేసింది. దీంతో ప్రతీకారం తీర్చుకుంటామని అప్పట్లో అఫ్గానిస్థాన్ సైన్యం ప్రకటించింది. చెప్పినట్టుగానే, ఫిబ్రవరి 26న (గురువారం) రాత్రి తాలిబన్ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. 19 పాక్ ఆర్మీ పోస్టులను దహనం చేసి, 55 మంది పాక్ సైనికులను హతమార్చామని తాలిబన్లు ప్రకటించారు. ఈ ఎటాక్‌కు తక్షణ స్పందనగా గురువారం అర్ధరాత్రి అఫ్గానిస్థాన్‌లోని కాబూల్, కాందహార్, పక్టియాలలోని తాలిబన్ సైనిక స్థావరాలపై బాంబు దాడులు చేసింది. ఈ దాడుల్లో 133 మంది తాలిబన్లు హతం కాగా, 200 మందికి గాయాలయ్యాయని పాక్ వెల్లడించింది.

# నేను జోక్యం చేసుకునేవాణ్ణే కానీ.. అఫ్గాన్-పాక్ ఘర్షణలపై ట్రంప్ కామెంట్



**అఫ్గానిస్థాన్**, పాక్ ఘర్షణలపైఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో తన జోక్యం అవసరం లేనట్టు కనిపిస్తోందని అన్నారు . పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్, సైన్యాధిపతి ఆసిమ్ మునీర్‌పై ప్రశంసలు కురిపించారు. వాళ్లు గ్రేట్ అంటూ కొనియాడారు.'నేను జోక్యం చేసుకునేవాణ్ణే కానీ పాక్ ప్రధాని అద్భుతమైన వ్యక్తి. పాక్ జనరల్ కూడా గొప్ప వారే. వాళ్లిద్దరిపై నాకు చాలా గౌరవం ఉంది. ప్రస్తుతం పాక్ పరిస్థితి బాగానే ఉంది' అని ట్రంప్ శుక్రవారం విలేకరులతో వ్యాఖ్యానించారు.ఇటీవల అఫ్గానిస్థాన్, పాక్ మధ్య విభేదాలు పతాకస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం కాబూల్, కాందహార్ సహా అఫ్గానిస్థాన్‌లోని 29 ప్రాంతాల్లో పాకిస్థాన్ వైమానిక దాడులకు దిగింది. అఫ్గాన్ ఉగ్రవాదులే టార్గెట్‌గా ఈ దాడులు చేసినట్టు ప్రకటించింది. ఈ దాడుల్లో 297 మంది అఫ్గానీ మిలిటెంట్లు, తాలిబాన్లు మరణించారని తెలిపింది. ప్రత్యర్థులు కోలుకోలేని విధంగా తమ సైన్యం దెబ్బకొడుతోందని పేర్కొంది. పాక్ సైన్యానికి దేశ ప్రజల పూర్తి మద్దతు ఉందని చెప్పింది.ఈ పరిణామాలపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి కూడా స్పందించారు. స్వీయ రక్షణ పాకిస్థాన్‌కు ఉన్న హక్కు అని కామెంట్ చేశారు. తాలిబాన్ల దాడుల నుంచి తనని తాను రక్షించుకునేందుకు పాక్ తీసుకుంటున్న చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని అన్నారు.తమ దేశంలో జరుగుతున్న ఆత్మాహుతి దాడులకు అఫ్గానిస్థాన్ కారణమని పాక్ చాలా కాలంగా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అఫ్గానిస్థాన్ మాత్రం ఈ ఆరోపణలను ఇప్పటికే పలుమార్లు ఖండించింది.

# టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

: భారత మహిళా ఆరోగ్య రంగంలో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. ప్రాణాంతకమైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం ఉద్దేశించిన దేశవ్యాప్త హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ( వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ శనివారం రాజస్థాన్‌లోని అజ్?మేర్ వేదికగా ప్రారంభించనున్నారు. దేశంలోని ఆడబిడ్డల భవిష్యత్తును సురక్షితం చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం, ఆరోగ్య సంరక్షణలో భారత్ వేస్తున్న అతిపెద్ద ముందడుగు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఏటా 1.15 కోట్ల మంది బాలికలకు టీకాప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మంది 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు టీకాలు వేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ డ్రైవ్ ప్రారంభం కానుంది. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్థ నారి' విజన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రైవేట్ మార్కెట్‌లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ టీకాను, ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తోంది. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ టీకా లభిస్తుంది. నిర్దేశిత కేంద్రాల్లో రోజూ టీకాలు వేయించుకోవచ్చు. మొదటి మూడు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తారు. ఈ 90 రోజుల కాలంలో అర్హులైన బాలికలకు రోజూ టీకా వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత, ఇది దేశవ్యాప్త సాధారణ రోగనిరోధక షెడ్యూల్‌లో చేర్చుతారు.తల్లిదండ్రుల




అనుమతితోనే టీకాలుహెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌లో భాగంగా 'గార్డసిల్ 4' అనే క్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్‌ను వేయనున్నారు. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ రకాలు 16, 18తో పాటు, ఇతర వైరల్‌ల నుంచి రక్షణ కల్పిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత జాతీయ సాంకేతిక సలహా బృందం సిఫార్సుల మేరకు, 14 ఏళ్ల బాలికలకు ఒక్క డోస్ టీకా కూడా సరిపోతుంది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఈ టీకా కార్యక్రమాన్ని శిక్షణ పొందిన మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించేలా ఏర్పాట్లు చేసింది. టీకా వేసిన తర్వాత తలెత్తే సైడ్ ఎఫెక్ట్స్ ఎదుర్కోవడానికి వ్యాక్సినేషన్ కేంద్రాలను అత్యవసర సదుపాయాలున్న ఆసుపత్రులతో అనుసంధానించారు. అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచి 'ఇన్ఫార్మ్డ్ కన్సెంట్' తీసుకున్న తర్వాతే టీకా ఇస్తారు.ఎందుకు ఈ టీకా అత్యవసరం?దేశంలోని మహిళల్లో సంభవిస్తున్న క్యాన్సర్ మరణాల్లో గర్భాశయ క్యాన్సర్ రెండో అతిపెద్ద కారణం. 2022 గ్లోబోకాన్ డేటా ప్రకారం, భారత్‌లో ఏటా 1.2 లక్షల కొత్త కేసులు నమోదవుతుండగా, సుమారు 80,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గర్భాశయ క్యాన్సర్‌ను టీకా, ముందస్తు స్క్రీనింగ్ ద్వారా 100శాతం నివారించవచ్చని మెజారిటీ ప్రజలకు తెలియకపోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణం. ఈ అంతరాన్ని పూడ్చేందుకే ప్రభుత్వం ఈ జాతీయ స్థాయి ప్రచారాన్ని చేపట్టింది. ఈ మరణాలను అడ్డుకోవడానికి వ్యాక్సినేషన్, ముందస్తు పరీక్షలే ఏకైక మార్గమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 50 కోట్ల డోస్‌ల హెచ్‌పీవీ వ్యాక్సిన్ విజయవంతంగా పంపిణీ చేశారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫోగ్సీ (ఖీూ+టూ×) పూర్తి మద్దతు తెలిపాయి. ఇప్పటికే 30,000 మంది వైద్యులకు ఈ టీకా కౌన్సెలింగ్‌పై శిక్షణ ఇచ్చారు.టీకా సరఫరాలో ఎటువంటి కొరత రాకుండా ఉండేందుకు గ్లోబల్ వ్యాక్సిన్ అలయన్స్ సహకారంతో ప్రభుత్వం ముందే తగినన్ని డోసులను సేకరించింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు వారి జనాభా ప్రాతిపదికన టీకా డోసులను సరఫరా చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించారు.

# చిన్నారిపై లైంగిక దాడి, హత్య.. డీఎంకే యువజన సభ్యుడు అరెస్ట్



**చెన్నై:** ఒక చిన్నారి అనారోగ్యంతో మరణించింది. పోస్ట్‌మార్టం పరీక్షలో లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ బాలిక హత్యకు కారణమైన అధికార డీఎంకే యువజన విభాగం సభ్యుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. (ఐవీఖ "శీబ్‌ష్ట్ర వీవఏఏవతీ ^ూతీతీవర్‌వస) తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భర్త నుంచి విడిపోయిన మహిళతో అధికార పార్టీ డీఎంకే యువజన విభాగం సభ్యుడు పెరియనాయగం సహజీవనం చేస్తున్నాడు. గత ఏడాది డిసెంబర్‌లో రెండున్నర ఏళ్ల వయస్సున్న ఆమె కుమార్తె తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తరలించగా ఆ బాలిక మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కాగా, ఆ చిన్నారి మరణంపై ఆమె తండ్రి అనుమానం వ్యక్తం చేశాడు. పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాలిక మరణంపై దర్యాప్తు జరిపారు. చిన్నారి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా అంతర్గత గాయాలున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారిపై లైంగిక దాడి జరిపి హత్య చేశారన్న అనుమానాలు బలపడ్డాయి. అయితే ఫోరెన్సిక్ తుది నివేదిక కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు.మరోవైపు ఈ సంఘటన తమిళనాడు రాజకీయాల్లో దుమారం రేపింది. మహిళలు, పిల్లలపై నేరాలను అరికట్టడంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అయితే నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంకే ఎదురుదాడి చేసింది.కాగా, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార డీఎంకే యువజన విభాగం సభ్యుడైన పెరియనాయగంను పోలీసులు అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతో పాటు హత్య సెక్షన్ల కింద అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నట్లు వివరించారు.

# రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం

భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్?లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.అకస్మాత్తుగా ఎలా కుదిరింది?: రాహుల్వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. "పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?" అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు.అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్- అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల



అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.ఆధారపడేలా చేయదా?డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్? ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవ సాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సు-ట్రక్కు ఢీకొని ఆరుగురి మృతి




**రాజస్థాన్:** బలోత్రాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు, ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని బలోత్రా, బోధ్‌పూర్(దీశీస్త్రజూబతీ)లోని ఆసుపత్రులకు తరలించారు. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ దుర్ఘటన రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా కళ్యాణ్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు జోధ్‌పూర్ నుంచి సాంచోర్‌కు బయలుదేరింది. బలోత్రా జిల్లా సర్వాడి గ్రామ సమీపంలో బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేశాడు. అంతలోనే ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టాడు. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో క్షతగాత్రులను బస్సు నుంచి బయటకు తీసి ఆస్పత్రులకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు టెహ్రాన్‌లో పేలుళ్లు

**ఇజ్రాయెల్-ఇరాన్ :** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సుప్రీం లీడర్ 86 ఏళ్ల ఆయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయాలు లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా సైన్యాలు కలిసి ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఆయా కార్యాలయాల సమీపంలోనే బాంబులు పేలినట్లు సమాచారం. ఈ దాడులు జరిగిన టైంలో కార్యాల యంలో ఖమేనీ ఉన్నారా లేదా అనేది తెలియరాలేదు. అమెరికాతో సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో గత కొన్ని వారాలుగా ఆయన బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనడం మానేశారు.ఇరాన్‌లో నిలిచిపోయిన మొబైల్ సేవలు మరోవైపు టెహ్రాన్‌పై ఎటాక్ జరిగిన విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సైతం ధ్రువీకరించింది. ప్రస్తుతం టెహ్రాన్ నగరమంతటా సైరన్లు మోగుతున్నాయని, బాంబు పేలుడు శబ్దాలను విన్నామని తమ కథనాల్లో పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ వెంటనే గగనతలాన్ని మూసివేసింది. దీంతోపాటు తమ దేశంలో



మొబైల్ ఫోన్ సేవలను నిలిపివేసింది. అలాగే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సురక్షిత ప్రాంతానికి తరలించింది.ఇరాన్‌పై ఎటాక్ చేశాం : ఇజ్రాయెల్తాము ఇరాన్‌పై దాడులు చేశామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు పొంచి ఉన్న ముప్పులను తొలగించేందుకే ఈ ఎటాక్స్ చేశామని స్పష్టం చేశారు. టెహ్రాన్‌పై తాము చేసిన దాడిలో ఎంతమంది చనిపోయారు, ఎవరు చనిపోయారు అనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఇజ్రాయెల్ అధికార వర్గాలు తెలిపాయి. ఇక ఈ దాడిపై అమెరికా ఇప్పటివరకు స్పందించలేదు.ఇజ్రాయెల్‌లో అత్యవసర పరిస్థితిఈనేపథ్యంలో యావత్ ఇజ్రాయెల్‌లో ఆయన అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడికి ప్రతిగా ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుందనే ఆందోళనలతో ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో అత్యవసర పరిస్థితిని అమలు చేస్తున్నారు. అంతటా ఎయిర్ రైడ్ సైరన్లు మోగుతున్నాయి. బంకర్లలో దాక్కోవాలి అంటూ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఎమర్జెన్సీ మెసేజ్‌లను పంపుతోంది. వెంటనే ఇజ్రాయెల్, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తుందా ? చేయదా ? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తమ దేశంపై దాడి జరిగితే, ఊరుకునేది లేదని బలంగా ప్రతిఘటిస్తామని గతంలో ఇరాన్ హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడి తప్పక చేస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు క్లీన్‌చిట్.. అన్నా హజారే ఏమన్నారంటే..!



**ఢిల్లీ:** లిక్కర్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా 21 మందికి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో ఉద్దేశపూర్వక కుట్ర ఏదీ లేదని తీర్పు చెప్పింది. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ని తప్పుబట్టింది. దీన్ని ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే స్వాగతించారు. న్యాయ వ్యవస్థే అత్యున్నతమైనదని, కోర్టు తీర్పును అందరూ గౌరవించాలని హజారే పేర్కొన్నారు.మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలోని తన స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో విలేకరులతో మాట్లాడుతూ.. 'మన దేశం న్యాయవ్యవస్థపై నడుస్తున్నదని, దేశంలో న్యాయవ్యవస్థ అత్యున్నతమైనదని చెప్పారు. న్యాయవ్యవస్థ కారణంగనే పలు రాజకీయ పార్టీలు, అనేక కులాలు, మతాలతో కూడిన ఈ దేశం సవ్యంగా నడుస్తోందని అన్నారు. బలమైన న్యాయవ్యవస్థ లేనప్పుడు నేరస్థులు పైచేయి సాధిస్తారని, దేశంలో అల్లర్ల లాంటి పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు.

# చెంపదెబ్బ...గోడదెబ్బ !





దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

### చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా

### దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు

### కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి28:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్‌ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్‌ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.



# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

### • పెళ్లిళ్ల సీజన్ కావడంతో

### సామాన్యుల బెంబేలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28:** దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.



# ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

### విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు

### పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ

**అమరావతి,ఫిబ్రవరి28:** ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.



# తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న జమ్ముకశ్మీర్



**• 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ట్రోఫీ కైవసం**

జమ్ము కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జమ్ము కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. 1959-1960లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన జమ్ము కశ్మీర్.. తన 67 ఏళ్ల దేశవాళీ చరిత్రలో రంజీ ట్రోఫీ ఫైనల్ చేరడం.. గెలవడం ఇదేతొలిసారి. ఈ చరిత్రాత్మక క్షణాల్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యక్షంగా వీక్షించారు. జమ్ము కశ్మీర్ క్రికెట్ మాజీ డైరెక్టర్, బీసీసీఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ ఈ మ్యాచ్‌ను తొలి రోజు నుంచే దగ్గరుండి చూశాడు. 2025-26 సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన జమ్ము కశ్మీర్.. ఫైనల్లోనూ కర్ణాటకను మట్టికరిపించింది. కర్ణాటకలోని హుబ్లి వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్ము కశ్మీర్ 584 పరుగులు భారీ స్కోర్ చేసింది. శుభమ్ పుండిర్(121) సెంచరీతో రాణించగా.. యవెర్ హసన్(88), కెప్టెన్ పరాస్ డొగ్రా(70), అబ్దుల్ సమద్(61), వధావన్(70), సాహిల్ లోత్రా(72) హాఫ్ సెంచరీలతో రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(5/99) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.అనంతరం కర్ణాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్(266 బంతుల్లో 21 ఫోర్లతో 160) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆకీబ్ నబీ(5/54) ఐదు వికెట్లు తీయగా.. సునీల్ కుమార్(2/51), యుధ్వీర్ సింగ్(2/55) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం జమ్ము కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోర్ వద్ద డిక్లేర్ ఇవ్వడంతో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో కర్ణాటక కెప్టెన్ డ్రాకు అంగీకరించాడు. దాంతో టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న జమ్ము కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. బారుముల్ల ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీ 60 వికెట్లతో జమ్ము కశ్మీర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 12.56 సగటుతో అతను ఈ ఫీట్ సాధించాడు. బ్యాటింగ్‌లో 245 పరుగులు చేసిన ఆకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. రంజీ ట్రోఫీ 2025-26లో విజేతగా నిలిచిన జమ్ము కశ్మీర్‌కు బీసీసీఐ తరఫున 5 కోట్ల రూ.ల ప్రైజ్ మనీ అందనుంది. రన్నరప్ జట్టుకు కూడా 3 కోట్ల రూపాయల నజరానా దక్కనుంది.




# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

**• వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం**

**• నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్**

**• గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది.



# గవాస్కర్ వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో కనిపించని భారత్

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుతున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెను సంచలనం రేపుతున్నాయి. ఈసారి కప్పు గెలిచే ఫేవరెట్ జట్ల జాబితా నుంచి ఆయన టీమిండియాను పూర్తిగా పక్కన పెట్టేశారు. భారత్ సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ, టైటిల్ నెగ్గే సత్తా మాత్రం ప్రస్తుతానికి ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకే ఉందని గవాస్కర్ కుండబద్దలు కొట్టారు. సొంత గడ్డపై జరుగుతున్న టోర్నీలో భారత్‌కు మద్దతు ఇవ్వకుండా, గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సూపర్ 8 పరిస్థితులను గమనిస్తే.. భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే భారత్-వెస్టిండీస్ మ్యాచ్ సెమీస్ దిశగా అత్యంత కీలకం కానుంది. అయితే గవాస్కర్ మాత్రం సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ జట్ల బౌలింగ్, బ్యాటింగ్ డెప్త్ చూసి ముగ్ధులయ్యారు. ముఖ్యంగా సౌతాఫ్రికా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా దూసుకుపోతోంది. గ్రూప్ దశలో కెనడా, ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి, సూపర్ 8లో భారత్, వెస్టిండీస్‌లపై కూడా విజయం సాధించి సెమీస్‌లో పాగా వేసింది. ఇక ఇంగ్లాండ్ జట్టుపై గవాస్కర్ ప్రశంసలు కురిపిస్తూ.. ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డారు.



# అక్షర్ పటేల్, అర్ష్‌దీప్‌లపై నెటిజన్ల ఆగ్రహం

టీమిండియా స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొన్న వేళ, సహచర ఆటగాళ్ల ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో పెను దుమారం రేపుతోంది. లివర్ క్యాన్సర్‌తో పోరాడుతూ రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ శుక్రవారం (ఫిబ్రవరి 27) కన్నుమూశారు. తండ్రి మరణ వార్త విన్న వెంటనే రింకూ సింగ్ చెన్నైలో ఉన్న జట్టును విడిచిపెట్టి, తన స్వగ్రామమైన అలీగఢ్‌కు చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఒకవైపు రింకూ పుట్టెడు దుఃఖంలో ఉంటే, మరోవైపు భారత జట్టులోని కీలక ఆటగాళ్లైన అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్‌లు విమానంలో సరదాగా జోకులు వేసుకుంటూ రీల్స్ చేయడం అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. చెన్నైలో జింబాబ్వేతో మ్యాచ్ ముగించుకున్న భారత జట్టు, తదుపరి మ్యాచ్ కోసం కోల్‌కతాకు విమానంలో బయలుదేరింది. ఈ ప్రయాణంలో అక్షర్ పటేల్ తన స్నాప్‌చాట్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

**• సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు • 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం • కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం**

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్‌ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్ సెమీస్ రేస్‌లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్‌లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్‌రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్‌లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్‌లో అదరగొట్టిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్‌గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్‌గా 40 ఓవర్ల మ్యాచ్ (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్‌గా భారత్- పాక్ మ్యాచ్‌తో సమంగా నిలిచింది.

# జట్టులో చేరనున్న రింకు సింగ్

టీమ్ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్‌గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్‌లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్‌చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.



కొంతకాలంగా ఖాన్‌చంద్ అడ్వాన్స్‌డ్ స్టేజ్ లివర్ క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు.రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్‌లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్‌లో కొనసాగారు. సింపుల్‌గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు.

# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల




టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.

-----------



# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి.




# మార్చి 6న మృత్యుంజయ




టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది

# వెంకటప్ప నాయుడుగా మోహన్ బాబు




కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

-----------

# శ్రీవారి సన్నిధిలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్.. కొత్త సినిమా కోసం పూజలు

యంగ్ హీరో అడివి శేష్, నటి మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'డకాయిట్'. ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఆధ్యాత్మికంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా అడివి శేష్, మృణాల్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చిన ఈ జంట, తమ సినిమా విజయవంతం కావాలని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ... "ప్రతి సినిమా ఒక నమ్మకంతో చేసే ప్రయత్నమే. ఏళ్ల తరబడి కష్టపడి ఒక సినిమాను ప్రేక్షకుల చేతిలో పెడతాం. తిరుపతిలో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం సరైనదిగా అనిపించింది. ప్రమోషన్ల హడావుడిలోకి అడుగుపెట్టే ముందు కృతజ్ఞతతో ఆశీస్సులు తీసుకోవడం మాకు ముఖ్యం" అని తెలిపారు. అంతకుముందు తన మరో సినిమా విడుదల సందర్భంగా వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కూడా శేష్ దర్శించుకున్నారు.

ఇటీవలే 'డకాయిట్' చిత్రం నుంచి 'రూబరూ' అనే రొమాంటిక్ పాటను విడుదల చేశారు. ఈ పాట గురించి శేష్ మాట్లాడుతూ... "సినిమాలోని భావోద్వేగాలను, పాత్రల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని 'రూబరూ' పాట ఆవిష్కరిస్తుంది. అందుకే ఈ పాటతో ప్రమోషన్లు ప్రారంభించాం. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని వివరించారు.

'డకాయిట్' చిత్రానికి షానియేల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, కామాక్షి భాస్కర్ల ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తనను మోసం చేసిన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకునే ఒక ఖైదీ కథే ఈ చిత్రం. ప్రేమ, ద్రోహం, పగ వంటి అంశాలతో ఈ సినిమా ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ చిత్రానికి అడివి శేష్, షానియేల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా, త్వరలో పాన్-ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

## మంచిమాట

కుళ్ళిన పండ్ల మధ్య మంచి పండును ఉంచితే అది కూడా చెడిపోతుంది. చుట్టూ చెడ్డ మనుషులు ఉంటే మనిషి పరిస్థితి కూడా అంతే.


భవిష్యత్ ప్రజాపాలన

తెలుగు దినపత్రిక


# అనుబంధ సంచిక

ఆదివారం, మార్చి 01, 2026 పేజీలు : 08




# పరీక్ష కేంద్రంలో శిశువుకు జన్మనిచ్చిన ఇంటర్ విద్యార్థిని - టాయ్‌లెట్‌లో ప్రసవం

ఇంటర్ పరీక్ష కేంద్రంలోని వాష్‌రూమ్‌లో ఓ బాలిక మృత శిశువుకు జన్మనిచ్చింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష ఉండటంతో ఇంటర్మీడియట్? మొదటి సంవత్సరం చదువుతున్న 16 ఏళ్ల ఓ బాలిక పాల్వంచలోని పరీక్ష కేంద్రానికి వచ్చింది. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా, 30 నిమిషాల తర్వాత మహిళా ఇన్విజిలేటర్ అనుమతితో వాష్‌రూమ్‌కు వెళ్లింది.శిశువును బాత్‌రూం బేసిన్‌లో కుక్కిన విద్యార్థిని : బయటకు వెళ్లిన అమ్మాయి ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఇన్విజిలేటర్ మరుగుదొడ్డి వైపు వెళ్లారు. ఇంతలోనే ఆ బాలిక చిన్నగా నడుచుకుంటూ బయటికొచ్చింది. అనుమానంతో బాలిక వివరాలు ఆరా తీయటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.





# పరీక్ష కేంద్రంలో శిశువుకు జన్మనిచ్చిన ఇంటర్ విద్యార్థిని - టాయ్‌లెట్‌లో ప్రసవం

ఇంటర్ పరీక్ష కేంద్రంలోని వాష్?రూమ్?లో ఓ బాలిక మృత శిశువుకు జన్మనిచ్చింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్? పరీక్ష ఉండటంతో ఇంటర్మీడియట్? మొదటి సంవత్సరం చదువుతున్న 16 ఏళ్ల ఓ బాలిక పాల్వంచలోని పరీక్ష కేంద్రానికి వచ్చింది. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా, 30 నిమిషాల తర్వాత మహిళా ఇన్విజిలేటర్? అనుమతితో వాష్‌రూమ్‌కు వెళ్లింది. శిశువును బాత్?రూం బేసిన్?లో కుక్కిన విద్యార్థిని : బయటకు వెళ్లిన అమ్మాయి ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఇన్విజిలేటర్? మరుగుదొడ్డి వైపు వెళ్లారు. ఇంతలోనే ఆ బాలిక చిన్నగా నడుచుకుంటూ బయటికొచ్చింది. అనుమానంతో బాలిక వివరాలు ఆరా తీయటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో గర్భంతో ఉండటంతో నొప్పులు భరించలేక వాష్?రూమ్?కు వెళ్లి అక్కడే మృత శిశువుకు జన్మనిచ్చినట్లు బాలిక తెలిపింది. అక్కడి సిబ్బంది వెళ్లిచూడగా, బాత్రూమ్?లోని బేసిన్?లో మృత శిశువును గుర్తించారు. పరీక్ష కేంద్రంలో పరువు పోతుందనే భయంతోనే ఎవరికీ అనుమానం రాకుండా శిశువును బాత్?రూం బేసిన్?లో కుక్కినట్లు బాలిక పేర్కొంది. ఈ విషయంపై పరీక్ష కేంద్రం నిర్వాహకులు జిల్లాలోని ఉన్నతాధికారులు, పోలీసులకు సమాచారం చేరవేశారు. అనంతరం బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. ఆ మృత శిశువును 108 వాహనంలో మార్చురీకి తరలించారు. బాలికపై ఎవరూ ఫిర్యాదు చేయని పక్షంలో బాలిక చదువుతున్న కళాశాల యాజమాన్యం ద్వారా ఫిర్యాదును స్వీకరిస్తామని పోలీసులు తెలిపారు. మార్చి 18 వరకు పరీక్షలు : తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్? విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమయ్యి ఇప్పటికే నాలుగు రోజులు అవుతుంది. ఈ పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు జరగనున్నాయి. ఫస్ట్? అండ్? సెకండ్? ఇయర్? విద్యార్థులు మొత్తం కలిపి 9,07,075 ఉన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 1,495 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎగ్జామ్స్? జరుగుతున్నాయి. విద్యార్థుల పరీక్షలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పరీక్ష రాసేందుకు 5 నిమిషాలు లేట్? అయినా అనుమతి కల్పించారు. వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు.



మాస కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : పరీక్ష రాసేటప్పుడు ఎవరైనా కాపీయింగ్?కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇంటర్?బోర్డు వెల్లడించింది. అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా రాసేందుకు అనుమతిస్తున్నారు. కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్? కేంద్రాలను మూసివేయాలని అధికారులు తేల్చి చెప్పారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఇంటర్? బోర్డు స్పష్టం చేసింది. ఎలాంటి ఆందోళన లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని కోరింది. మార్చి 3వ తేదీ నుంచి ఇంటర్మీడియట్? జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. తొలుత సంస్కృతం పరీక్ష కరెక్షన్? మొదలవుతుంది. అనంతరం 4 విడతల్లో మిగిలిన సబ్జెక్టుల సమాధాన పేపర్లు దిద్దే ప్రక్రియ కొనసాగుతుంది. పరీక్షల సిబ్బంది ఇలా : ఇంటర్? పరీక్షల కోసం 1,495 ఎగ్జామినేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు కృష్ణ ఆదిత్య వెల్లడించారు. చీఫ్ సూపరింటెండెంట్స్ 1,495 మంది, డిపార్ట్?మెంట్ ఆఫీసర్లు 1,495 మంది విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. మొత్తం 28,500 మంది ఇన్విజిలేటర్లు, 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 200 సిట్టింగ్ స్క్వాడ్స్ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అధికారులతో, పోలీస్ అధికారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# వికారాబాద్‌లో మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

VKB Female police constable suicide



**వికారాబాద్** :వికారాబాద్ పట్టణంలో విషాద ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోనీ గంగారం సాయి బాబా కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ రఘుకుమార్ మాట్లాడుతూమృతురాలు సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ధరూర్ పోలీస్ స్టేషన్లో రైటర్ గా పనిచేస్తున్న దివ్య సూసైడ్ లెటర్‌లో "నా చావుకు ఎవరు కారణం కాదు. నాన్న లేకపోవడం వల్లే మనకు ఇన్ని బాధలు" అని పేర్కొన్నట్లు సీఐ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యతో కుటుంబ సభ్యులు, సహచరులు మరియు కాలనీ వాసులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# అర్హులైన ఉపాధి కూలీలకు పని కల్పించాలి




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కూలీలకు పని కల్పించాలని పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్యదేవరాజన్ అన్నారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్‌లు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ మాట్లాడారు. జాబ్ కార్డులు కలిగి ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఆ దిశగా ఎంపీడీవోలు, ఈజీఎస్ ఏపీవోలు ప్రతి గ్రామంలో కూలీలతో మాట్లాడి పనికి వచ్చేలా సమావేశాలు నిర్వహించాల న్నారు. పని ప్రదేశాల వద్ద కూలీలకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు పని కల్పించని వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించలేదన్నారు. అధికారుల సమన్వయంతో వ్యవహరించి ప్రతీ ఒక్కరికి పని కల్పించాలన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీహాల్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎంపీడీవోలు, ఈజీఎస్ ఏపీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాబ్ కార్డులు కలిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ప్రారంభం కాని గ్రామాల్లో వెంటనే కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ,

# రామోజీ ఫిల్మ్ సిటీ హాలీవుడ్ సినిమాలను గుర్తుచేసేలా గేమ్- సరికొత్త హంగులతో రూపకల్పన

పర్యాటకులకు స్వర్గధామంగా పేరుగాంచిన రామోజీ ఫిల్మ్‌సిటీలో మరో గేమ్ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే సాహస్ పేరిట పర్యాటకులకు అడ్వెంచర్స్ చేసే అవకాశం కల్పించిన రామోజీ ఫిల్మ్‌సిటీ ఇప్పుడు సరికొత్తగా లాక్ ఎన్ ఎస్కేప్ - మిస్టరీ ఎస్కేప్ గేమ్‌ని ప్రారంభించింది. పర్యాటకులకి హాలీవుడ్ సినిమాల్లోని అనుభూతి కలిగించే విధంగా ఆ గేమ్‌కు రూపకల్పన చేశారు. అన్నివర్గాల వారిని ఆకట్టుకునేలా లాక్ ఎన్ ఎస్కేప్ - మిస్టరీ ఎస్కేప్ గేమ్ ఉండనుందని నిర్వాహకులు తెలిపారు. పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తారు : ప్రపంచవింతలకు వేదికైన రామోజీఫిల్మ్‌సిటీలో మరో గేమ్ వచ్చి చేరింది. పర్యాటకులని మంత్రముగ్ధులను చేసేందుకు లాక్‌ఎన్ ఎస్కేప్- మిస్టరీ ఎస్కేప్ గేమ్‌ను ఫిల్మ్‌సిటీ అందుబాటులోకి తెచ్చింది. పర్యాటకులను సాహసవంతులుగా చేసే లక్ష్యంతో ఆ గేమ్‌ను డిజైన్ చేశారు. పర్యాటకులు ఉల్లాసంగా గడిపేలా హాలీవుడ్ సినిమాలోని సన్నివేశాలను ఏర్పాటు చేశారు. అందులో 10 గదులు ఉండగా ప్రతి గదిలో 15 నిమిషాల్లో గేమ్‌ను ముగించి ఇంకోగదికి వెళ్లాల్సి ఉంటుందని గేమ్ డైరెక్టర్ జై అన్నారు. ఆ గదిలో తాళం చెవిని వెదకడం ద సీక్రెట్ థ్రోన్ వంటి ఎన్నో మిస్టీరియస్ గేమ్‌లు ఉంటాయి. ఆ గేమ్ చూసేందుకు పెద్దటాస్క్‌లా ఉన్నా పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తారని గేమ్ డైరెక్టర్ తెలిపారు. రామోజీ ఫిల్మ్ సిటీ హాలీవుడ్ సినిమాలను గుర్తుచేసేలా గేమ్- సరికొత్త హంగులతో రూపకల్పన గేమ్‌ను తప్పకుండా ఆస్వాదిస్తారు : లాక్ ఎన్ ఎస్కేప్ - మిస్టరీ ఎస్కేప్




గేమ్ పర్యాటకులకు మంచి సాహసానుభూతిని కలిగించనుంది. హాలీవుడ్ చిత్రాల్లోని జూరాసిక్ వరల్డ్, హ్యారీపోర్టర్ అడ్వెంచర్స్, మిర్రర్ ఇమేజెస్, పజిల్స్ వంటివి ఉండేలా ఒక్కో రూమ్‌లో ఒక్కో విధంగా గేమ్‌కి రూపకల్పన చేశారు. అందరినీ ఆకట్టుకునేలా లాక్‌ఎన్ ఎస్కేప్ - మిస్టరీ ఎస్కేప్ గేమ్‌కి రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఈ గేమ్‌ను తప్పకుండా ఆస్వాదిస్తారని గేమ్ రూపకర్త జై చెప్పారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





# ఉజ్జయిని మహంకాళి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే

**- ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 ప్రజాపాలన.**
మీ కష్ట సుఖాలలో మీకు అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ టైలర్స్ కు హామీ ఇచ్చారు. రాంగోపాల్ పేట డివిజన్ లోని సిల్వర్ డ్రాప్ ఫంక్షన్ హాల్ లో ఉజ్జయిని మహంకాళి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా బట్టలు కుట్టే పని వృత్తిగా చేసుకొని మేరు కులస్తులు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు చేతి నిండా పనితో ఎంతో సంతోషంగా ఉండే వారని చెప్పారు. కానీ రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి కి కొంత మేర నష్టం కలిగిస్తుందని విచారం వ్యక్తం చేశారు. కులవృత్తులకు చేయూత ఇవ్వాలి, కుల వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశం తో కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందని వివరించారు. టైలర్ లు ఐక్యంగా ఉండాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. టైలర్స్ డే అంటే ఈ వృత్తిపై ఆధారపడిన వారికి ఒక పండుగ అని, వచ్చే సంవత్సరం నుండి ఈ పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, రవీందర్, ఉపాధ్యక్షుడు శ్యామ్, సభ్యులు కృష్ణ, కిషోర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు కిషోర్ కుమార్, ఆంజనేయులు, సతీష్, చంద్రప్రకాశ్, అరుణ్ భట్, గణేష్, జనార్ధన్, నాగేష్, గంగాపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అజారుద్దీన్‌కు రెండు నెలలే గడవు - దాటితే మంత్రి పదవి వదులుకోవాల్సిందే - కారణమిదే



**హైదరాబాద్ :** మంత్రి అజారుద్దీన్ ప్రజాప్రతినిధిగా ఎన్నిక అయ్యేందుకు గడువు ఇక రెండు నెలలే మిగిలి ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో కసరత్తు మొదలైంది. ఏప్రిల్ 30వ తేదీలోపు ఆయనను ఎమ్మెల్సీగా ఎంపిక చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. గవర్నర్ కోటా కింద ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఇప్పటికే మంత్రి మండలి తీర్మానం కూడా చేసింది. అయినా ఆయన ఇంతవరకు ఎమ్మెల్సీగా ఎన్నిక కాకపోవడంతో ముందుకు ఎలా సాగాలన్నది అధికార పార్టీకి సవాల్‌గా మారింది.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికలో ఓటమి : టీమిండియా మాజీ కెప్టెన్, ప్రస్తుత రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అనూహ్య పరిణామాల్లో మంత్రిగా గత ఏడాది అక్టోబరు 31వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు అజారుద్దీన్. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేటప్పటికి ఆయన ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ కాదు. అంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 సబ్ సెక్షన్ 4 ప్రకారం, సభ సభ్యుడు కాని వ్యక్తి మంత్రిగా ప్రమాణం చేసిన పక్షంలో, ఆరు నెలల్లోపు ఎమ్మెల్యేగా కానీ, ఎమ్మెల్సీగా కానీ ఎన్నిక అవడం తప్పనిసరి.అదే విధంగా ఇక్కడ అజారుద్దీన్ కూడా నిర్దేశించిన గడువు ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటితో పూర్తి కానుంది. ఇప్పటికే రాష్ట్ర మంత్రి మండలి గవర్నర్ కోటాలో ఆయనను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని తీర్మానం చేసి ప్రతిపాదనను గవర్నర్‌కు పంపింది. అయితే ఈ ప్రక్రియ ఇప్పట్లో అయ్యేట్లు కనిపించడం లేదు. గవర్నర్ కోటాలో అజారుద్దీన్‌తో పాటు ప్రొఫెసర్ కోదండరాం నామినేషన్లపై కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. వచ్చే నెల 19వ తేదీన తదుపరి విచారణ జరగనుంది.

పదవిని వదులుకోవాల్సిందే : అజారుద్దీన్‌కు రాజ్యాంగ బద్ధంగా నిర్దేశించిన ఆరు నెలల గడువు ఏప్రిల్ 30వ తేదీ నాటికి ఎమ్మెల్యేగానో, ఎమ్మెల్సీగానో ఎన్నిక కానట్లయితే ఆయన ఆ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న ఈ కేసులో తీర్పు ఆలస్యమైనా, ప్రతికూలంగా వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాల్సి ఉంది. దీంతో ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం, వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తోంది. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఉప ఎన్నికలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఎమ్మెల్సీలపైనే ఆధారపడాల్సి ఉంది.కానీ ఇప్పటికిప్పుడు ఎమ్మెల్సీల ఎన్నిక కూడా లేదు. ప్రభుత్వం ముందు ఉన్న ప్రత్యామ్నాయ ఆలోచన ఒకటే. అది కూడా ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. అయితే ఎమ్మెల్యేల కోటా కింద ఎన్నికైన ఎమ్మెల్సీల్లో ఎవరిని రాజీనామా చేయించాలి అన్నదానిపై కసరత్తు కొనసాగుతోంది. అలా అయితేనే మంత్రి పదవిని కోల్పోకుండా అజారుద్దీన్‌ను మండలికి పంపడం సాధ్యం అవుతుందన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

ఎవరిని రాజీనామా చేయిస్తారు? : గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలవడంతో ఖాళీ ఏర్పడిన రెండు స్థానాల్లో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బల్మూరి వెంకట్, పీసీసీ ఆ తర్వాత 2025 మార్చిలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. అందులో మూడు స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేసి విజయం సాధించింది. అందులో విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ ఉన్నారు. ఈ ఐదుగురిలో ఎవరిని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయిస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇందులో బల్మూరి వెంకట్ ఒక్కరే ఓసీ సామాజిక వర్గం నుంచి ఉన్నారు. మిగిలిన వారంతా వివిధ సాూజిక వర్గాల నుంచి ఎన్నికయ్యారు.

# 45 నిమిషాల ఛార్జింగ్‌తో 250 కి.మీ ప్రయాణం - ఆర్టీసీలోకి అధునాతన ఈవీ బస్సులు




**హైదరాబాద్ :** ఈవీ బస్సుల వినియోగంలో గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీకి ఎదురవుతున్న ఛార్జింగ్? కష్టాలు ఇకపై తీరనున్నాయి. కేవలం 45 నిమిషాల ఛార్జింగ్?తో 250 కి.మీ ప్రయాణించే అత్యాధునిక బస్సులు త్వరలో ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు 1085 ఈవీ(విద్యుత్ బస్సులు) సరఫరా, నిర్వహణ కోసం తన అనుబంధ సంస్థ అయిన ఈవీ ట్రాన్స్ లిమిటెడ్ ద్వారా రెండు కాంట్రాక్టులను(ఎల్?ఓఏ) ఒలెక్ట్రా గ్రీన్?టెక్ సంస్థ దక్కించుకుంది. అన్నీ అనుకూలిస్తే ఈ ఈవీలను 20 నెలల్లో విడతల వారీగా ఆర్టీసీ సంస్థకు అందించనుంది. ఇందులో అధికభాగం బస్సులను హైదరాబాద్ నగరంలోనే నడిపే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు వివరించారు.

అందుబాటులోకి 175 కొత్త బస్సులు : హైదరాబాద్? నగరంలో ప్రస్తుతం వివిధ మార్గాల్లో 325 ఈవీ బస్సులు నడుస్తుండగా మరో 175 కొత్తబస్సులను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే ఉన్న బస్సులు ఛార్జింగ్ కోసం గంటర్నర సమయం పాటు అధిక సమయాన్ని తీసుకుంటున్నాయి. ఫుల్ ఛార్జింగ్ చేసినట్లయితే కేవలం 200 కిలోమీటర్లు మాత్రమే వెళ్తున్నాయి. బీహెచ్?ఇఎల్?, మియాపూర్ డిపోల నుంచి విజయవాడతో పాటు పలు జిల్లాలకు వెళ్లే బస్సులు ఛార్జింగ్ కోసమని మార్గమధ్యలో నిలపడం వల్ల ప్రయాణికులు వేచిచూడాల్సి వస్తోంది.

మరిన్ని ప్రత్యేకతలివే : ఆయా బస్సుల ప్రత్యేకతలు ఏంటో ఇప్పుడు తెలుసుకుంఫ్లోర్ డిజైన్ : ఈ బస్సులు కేవలం 400 మిల్లీమీటర్లు గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఉండటంతో వృద్ధులు, చిన్న పిల్లలు, వృద్ధులు బస్సు ఎక్కడం, దిగడమనేది చాలా సులువు అవుతుంది.

స్పీడ్, పికప్ : కేవలం 10.5 సెకన్లలోనే 30 కిలోమీటర్ల వేగాన్ని ఈ బస్సులు అందుకోవడం వీటి ప్రత్యేకత.

అడ్వాన్స్ బ్రేకింగ్ : ప్రయాణికుల భద్రత కోసం ఏర్పాటు చేసిన అడ్వాన్స్? బ్రేకింగ్ వ్యవస్థ ద్వారా జడత్వ సమస్యలు ఉండవు.

బ్యాటరీ టెక్నాలజీ : మంటలు అంటుకోకుండా, ఎక్కువ కాలం మన్నే లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ) బ్యాటరీలను ఈ తరహా బస్సుల్లో వినియోగిస్తున్నారు.

మరిన్ని కొత్త ఈవీ బస్సులు : డీజిల్ ఇంధనంతో నడిచే వాటితో పోలిస్తే ఒక ఈవీ బస్సు రోజులో ఒక టన్ను కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది. పుష్పక్ బస్సులతో కలిపి మొత్తం 385 ఈవీ బస్సులు నగరంలో ఉన్నాయి. మరికొద్ది రోజుల్లో మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు రానున్న క్రమంలో కర్బన ఉద్గారాల స్థాయి భారీగా తగ్గనున్నట్లుగా తెలుస్తోంది. రెండేళ్లలో మరో 2,500 రోడ్డెక్కించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో నగరంలో మొత్తం అవే దర్శనమివ్వనున్నాయి. వీటితో పాటు పలు వ్యక్తిగత వాహనాలు సైతం రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఈవీలపై జీవితకాల పన్ను మినహాయింపుతో 2 లక్షలకు పైగా బైక్?లు, 30 వేల కార్లు రోడ్డెక్కాయి. డీజిల్,

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## మేడ్చల్ మల్కాజ్ గిరి



# ఖమ్మం భూదాన్ బాధితులపై ప్రభుత్వ దౌర్జన్యం



**మేడ్చల్ జిల్లా** ఘాట్కేసర్ సర్కిల్ మల్కాజ్ గిరి నియోజక వర్గం కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ బాధితుల పరామర్శలో భాగంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు కోటేశ్వరరావు తో కలిసి మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ళ బాలేష్ తో కలిసి భూదాన్ బాధితులను పరామర్శించారు.ప్రభుత్వ చర్యల వల్ల తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు: ఎంపీ ఈటల రాజేందర్పభుత్వ ధన దాహానికి పేదలే బలి -- ఇళ్ల కూల్చివేత దుర్మార్గం: ఏనుగు సుదర్శన్ రెడ్డిభూదాన్ బాధితుల కన్నీళ్లపై ప్రభుత్వం నిర్దాక్షిణ్యంనిద్రలో ఉన్న ప్రజల ఇళ్ల కూల్చివేత దుర్మార్గంప్రభుత్వ ధన దాహానికి బలైన పేదల జీవితంఇళ్లు కూల్చి స్వర్గస్తులైన వారి ఫోటో జ్ఞాపకాలను ధ్వంసం చేయడం సిగ్గుచేటుకాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని మంత్రులు,ఎమ్మెల్యేలు దొరికినంత దోచుకుంటున్నారున్నారుల చదువులు, కుటుంబాల భవిష్యత్తు నాశనంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని, ప్రస్తుతం ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు దొరికినంత దోచుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉదయం ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో వచ్చి ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణిస్తూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ ధన దాహానికి భూదాన్ బాధితులు బలవుతున్నారని, చిన్న పిల్లల చదువులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఇలా ఎంతోమంది నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన చిన్నారుల జ్ఞాపకార్థం కోసం తీసుకున్న ఫోటోలను కూడా ధ్వంసం చేయడం అమానుష చర్య అని, ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.భూదాన్ బాధితులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆస్తులు, దాడి చేసే ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# తాగిన మైకంలో కట్టుకున్న భార్యనే కడతేర్చిన భర్త



**తెలకపల్లి :** క్రైమ్ న్యూస్ భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : మండల కేంద్రంలోని లక్నారం గ్రామంలో తాగిన మైకంలో భర్త భార్యను చంపిన సంఘటన చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన బంగారమ్మను తెలకపల్లి మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన మన్యం శ్రీనుకు 26 సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు, వీరికి ఇద్దరు పిల్లలు, భార్యాభర్తల మధ్య గత మూడు సంవత్సరాల నుండి తరచూ గొడవ జరిగేదని అందులో భాగంగా శుక్రవారం రాత్రి మన్యం శ్రీను తప్ప తాగి భార్యతో ఘర్షణ పడి భార్య బంగారమ్మ ను అల్యూమినియం రాడుతో కొట్టడంతో ఆమెకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి అన్న ఆకారపు వెంకటయ్య శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## శ్రీ అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా** చిలకానగర్ డివిజన్ అక్షర స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.శనివారం జరిగిన అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా తిలకించి విద్యార్థులకు కొత్త ప్రోత్సాహాన్ని అందించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు., విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజు, సల్ల ప్రభాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి, రాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్లో భరత్ నగర్ లో సాగర్ గ్రామర్ హైస్కూల్ ఏర్పాటు చేసిన సైన్స్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.శనివారం జరిగిన సాగర్ గ్రామర్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బాట్కిర్ ధన్సాగర్ స్వప్న ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, డానియల్, నాగరాజు, విజయేందర్ రెడ్డి, మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# ఆటలలో సత్తా చాటిన దేవరకొండ విద్యార్థినీలు

**తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ (గర్ల్స్) కళాశాల విద్యార్థులు మొదటి విజేతలతో తిరిగి వచ్చారు**





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** మై భారత్ నల్గొండ డిస్ట్రిక్ట్,తెలంగాణ స్టేట్ డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్ మీట్ డిఎస్ఏ భవన్ దేవ రకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకా ల ఆటలలో మన తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల నుండి వివిధ ఆటలలో విజ యాన్ని చేజిక్కించుకున్నారు ఒకసారి ఆటలు ఎలా ఉండబోతుంది ఎలా ఆడాలి తెలుసు కుందాం

**01:టగ్ ఆఫ్ వార్**

టగ్ ఆఫ్ వార్ అనేది ఒక క్రీడ, దీనిలో రెండు జట్లు తాడు యొక్క వ్యతిరేక చివరలను లాగడం ద్వారా పోటీ పడతాయి, ప్రత్యర్థి జట్టు లాగడం వల్ల కలిగే శక్తికి వ్యతిరేకంగా తాడును ఒక దిశలో కొంత దూరం తీసుకురావడం దీని లక్ష్యం

**02:కబడ్డీ**

కబడ్డీ అనేది ఒక స్పర్శాగత జట్టు ఆట. జుట్టుకు ఏడుగురు ఆటగాళ్ళుంటారు. ఆట లక్ష్యం రైడర్ గా పిలువబడే స్పర్థి, కోర్టులోని ప్రత్యర్థి జట్టు భాగంలోకి కబడ్డీ, కబడ్డీ అని శ్వాసతీసుకోకుండా పలుకుతూ అవతల జట్టుభాగంలోకి వెళ్లి, వీలైనంత ఎక్కువ మందిని తాకడం, వారి పట్టుకోబోతే తప్పిం చుకుని స్వంత జట్టు భాగంలోకి తిరిగి రావడం

**03బ్యాడ్మింటన్**

బ్యాడ్మింటన్ అనేది ఒక రాకెట్ బ్యాట్ క్రీడ, దీనిని ఇద్దరు లేదా నలుగురు ఆటగాళ్ళు ఆడతారు. ఇది ఒక షటిల్ కాక్, పువ్వు ఆకారంలో ఉన్న రెక్కలుగల బంతిని, గట్టిగా అల్లిన నెట్ బ్యాట్ తో నెట్‌పై కొట్టి ప్రత్యర్థి కోర్టులో పడేలా చేయడం. ఈ గేమ్‌ను సింగిల్స్‌గా లేదా డబుల్స్‌గా ఆడవచ్చు

**విద్యార్థుల వారి విజేతలు**

ఫస్ట్ ప్లేస్
యన్.నాగసంధ్యా (బికాం111)
సెకండ్ విజేత
జే.స్వాతి (ఎల్ఎస్1)

**అథ్లెటిక్స్**

మొదటి విజేత
ఎస్.ప్రత్యూష (బిజడ్సి.11)
సెకండ్ విజేత
ఆర్.శిరీష (బిఏ.111)

మా విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్స్ తో మంచి ఆటను కనబరిచిన విద్యార్థులకు అభినందనలు అని కొనియాడారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ గారు, అధ్యాపక బృందం, జీ.మహేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ అభినందించారు.చదువులలోనే కాకుండా వివిధ గేమ్స్ లో మా విద్యార్థులు సాధించిన పథకాలకు మా కళాశాల తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని మహేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు మరియు ఇతర సిబ్బందిల చొరవను అభినందించారు మాతోటి మిత్రులు మెడల్స్ సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు మరియు ముందు ముందు జరిగే గేమ్స్ లో మంచిగా రాణించి కాలేజ్ కి మంచి పేరు తెస్తారు అని ఆశాభావం వ్యక్తం చేసిన తోటి విద్యార్థులు

# 'జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి'

**నల్లగొండ, ఫిబ్రవరి 28 :** మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని నల్లగొండ కార్పొరేషన్ తొలి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని ఆమె హామీ ఇచ్చారు. నల్లగొండ నగర తొలి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను శనివారం నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందించి సత్కరించారు. ప్రెస్ క్లబ్ మెమెంటో ను అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఏళ్ల తరబడి జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నగర తొలి మేయర్‌గా రికార్డు సృష్టించిన చైతన్య శ్రీనివాస్ రెడ్డికి నగర అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారం అందిస్తామని జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులు యాదయ్య, మదనాచారి, కార్యదర్శులు వరకాంతం కిరణ్ రెడ్డి, లింగయ్య, సహాయ కార్యదర్శులు మహమ్మద్ సయ్యద్, నత్తి ఉపేందర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సోమ శేఖర్, అశోక్ కుమార్, భాస్కర్, వెంకన్న, రవి, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## జనగాం




# శ్రీ సోమేశ్వర ఆలయం మూసివేత



**భవిష్యత్ ప్రజాపాలన ఫిబ్రవరి 28(జనగాం జిల్లా);** పాలకుర్త మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా, మార్చి 3న ఉదయం 8 గంటలకు ఆలయం మూసివేయనున్నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ, ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి 4వ తేదీ బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు.

# కారేపల్లిలో ఘనంగా సైన్స్ డే



**కారేపల్లి, ఫిబ్రవరి 28 :** కారేపల్లి బ్రిలియంట్స్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఫేర్‌లో విద్యార్థులు తన సృజనాత్మకతను చాటుతూ వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. అగ్ని విస్ఫోటనం, వర్షపునీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం వంటి మోడల్స్ ఆకట్టుకోవటంతో పాటు అలోచింపచేశాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్ మన దైన దిన జీవితంలో ఒక భాగమన్నారు. విద్యార్థులు ప్రశ్నించటం, శోధించటం, అలోచించటంతోనే విజ్ఞానం సమపార్జనాధ్యమన్నారు. శాస్త్రీయ చైతన్యంతో సమాజంలో మూఢ విశ్వాసాలు తుదముట్టించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వింజిమన్, షైనీ, ఇందిర, సరోజా, మౌనిక, ముంతాజ్, ఉమారాణి, జ్యోతి పాల్గొన్నారు.కస్తూర్భాలో.. కారేపల్లి కస్తూర్బా విద్యాలయంలో జాతీయ సైన్స్ డే సంధర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు మూఢనమ్మకాలు, సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల చేతులపై సైన్స్ సంబంధించిన చిత్రాలను మేహందిగా పెట్టుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.కవిత, జి.విజయ మమత, స్వాతి, అన్నపూర్ణ, షాహిన్ బేగం, విజయలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





# దేవరకొండ పట్టణంలో నేడు సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు - గణిత ఉపాధ్యాయుడిగా మెరిసిన అక్షయ్!



**నల్లగొండ దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
నేడు పాఠశాలలో నిర్వహించిన 'స్వపరిపాలన దినోత్సవం' సందర్భంగా ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. మన కరాటే విద్యార్థి అక్షయ్, గౌట్ హై స్కూల్‌లో ఒక రోజు గణిత ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించాడు.ఎప్పుడూ కరాటే పంచ్‌లతో అలరించే అక్షయ్, నేడు బ్లాక్ బోర్డుపై లెక్కలతో విద్యార్థులను ఆకట్టుకోవడం విశేషం. క్రమశిక్షణ గల విద్యార్థిగా మాత్రమే కాకుండా, చక్కని బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అక్షయ్ అందరి ప్రశంసలు అందుకున్నాడు.

# వెంకటేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే బాలునాయక్





**కొండమల్లెపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
కొండమల్లేపల్లి మండలంలోని చిన్న ఆడిశర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డోని తండాలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవరకొండ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోశాలతో,పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

# 7వ వార్డు లో ఉన్న ప్రతి సమస్య ను పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా:

**- వార్డు కౌన్సిలర్ హన్మంతు సాయి చంద్ర గౌడ్**







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
ఈ రోజు దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఉన్న చంద్రన్న కాలనీ లో మురికి వాడలను శుభ్రపరిచే కార్యక్రమం మరియు కాలనీ పరిశుభ్రత కార్యక్రమం కమిషనర్ పూర్ణచందర్ రావు గారితో నిర్వహించారు కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్ మాట్లాడుతూ 7వ వార్డు లో ప్రతి సమస్య ను పరిష్కరించి తగిన చర్యలు తీసుకుంటామని అలాగే మంచి నీటి సమస్య మరియు డ్రైనేజీ సమస్య లు కూడా ఉన్నాయని వాటి నాన్నిటికి త్వరలో పరిష్కారం చూపిస్తా అని అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ పూర్ణచందర్ రావు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, జవాన్ రాములు, మల్లేష్, తిరుపతయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.కాలనీలోని మోరీలను శుభ్రపరచడం, చెత్తను తొలగించడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు.

# చికిత్స పొందుతున్నా కౌన్సిలర్ పొట్ట మురళీ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
శనివారం ఆరోగ్య ఆసుపత్రిలో పొట్ట మురళి నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పరామర్శించారుదేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి నీ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఆరోగ్య ఆసుపత్రిలో పొట్ట మురళి నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్,



బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, ముదిగొండ హరిదాస్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

# సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి గారికి మరియు జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ గార్లకు సర్పంచులు వినతిపత్రం అందజేసిన మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** జిల్లాలో సర్పంచులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి గారికి మరియ జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ గార్లకు సర్పంచులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దేవరకొండ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ గారు మాట్లాడుతూ ూా= రేట్లను పెంచాలని కోరారు. అదేవిధంగా సర్పంచుల గౌరవ వేతనం 10 వేలకు పెంచాలని కోరారు.ఈసమావేశంలో సర్పంచులు భరత్. బాబురామ్.సత్యనారాయణ గౌడ్. బాలు.రమేష్. మన్మథ రెడ్డి. లీలా.తదితరులు ఉన్నారు



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
వరంగల్



# విజయనగరంలో ఉచిత హెచ్ పివి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



**విజయనగరం, ఫిబ్రవరి 28:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు శనివారం జిల్లాలోని చీపురుపల్లి మండలం రావివలసలో హెచ్ పివి టీకా కార్య క్రమాన్ని ప్రారంభించారు. రావివలస గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెం టర్‌లో ఒక యువతికి ముఖ్యమంత్రి సమక్షంలో హ్యూమన్ పాపి ల్లోమావైరస్ (హెచ్ పివి) టీకాను వేశారు. టీకా తీసుకోవడానికి ముం దుకు వచ్చిన లబ్ధిదారులతో ముఖ్యమంత్రి సంభాషించారు. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో చేపట్టిన టీకా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అంతటా దాదాపు 3.45 లక్షల మంది కౌమారదశలో ఉన్న బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్ పివి టీకాను ఉచితంగా అంది స్తోం ది.ఈ టీకాలు 1,645 ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలతో పంపిణీ చేయబడతాయి. మొదటి దశలో, రాష్ట్రం ఇప్పటికే 1,90,800 మోతాదులను అందుకుంది మరి యు టీకా కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుంది, అన్ని గ్రహీతలకు సర్టిఫికెట్లు జారీ చేయబడతాయి. టీకా ఇచ్చే ముందు తల్లిదండ్రుల సమ్మతి పొందబడుతుంది. 0.5 ఎంఎల్ మోతాదులో ఇవ్వ బడినహెచ్ పివి వ్యాక్సిన్, గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే నాలుగు ప్రధాన వైరస్ జాతుల (రకాలు 6, 11, 16, మరియు 18) నుండి రక్షిస్తుంది. టీకా సురక్షితమైనదని, ఇంజెక్షన్ సైట్‌లో తేలికపాటి జ్వరం లేదా నొప్పి వంటి చిన్న దుష్ప్రభావాలు మాత్రమే ఉంటాయని అధి కారులు హామీ ఇచ్చారు, ఇది రెండు రోజుల్లో తగ్గిపోతుంది. టీకా వేసిన తర్వాత గ్రహీతలను 30 నిమిషాలు పరిశీలించి, బయటకు వెళ్లడానికి అనుమతిస్తారు.

# శిక్షణలో పాల్గొని చాలా నేర్చుకున్నా తెలుసుకున్నా

**- నూతనంగాఎన్నికైన సర్పంచ్‌లకు ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శక్రుతాండ సర్పంచ్ రామావత్ మోహన్ లాల్ గారు**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి:-మార్చి 01**

గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు వారి విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాల గురించి శిక్షణ ఇచ్చి శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందిసర్పంచ్ మోహన్ లాల్ మాట్లాడుతూ

గ్రామ పంచాయతీ చట్టాలు మరియు నిబంధనలు వివరించారు సర్పం చ్‌లకు వారి విధులు, బాధ్యతలు, అధికారాలు మరియు పరిమితుల గురించి వివరించారు గ్రామాభివృద్ధి ప్రణాళికల గురించి గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రాజెక్టుల అమలు గురించి శిక్షణ ఇచ్చారుప్రజా సంబం ధాలు మరియు కమ్యూనికేషన్ గ్రామ ప్రజలతో సమర్థవంతంగా కమ్యూ నికేట్ చేయ డం, వారి సమస్యలను వినడం మరియు పరిష్కరి ంచడం.ఆర్థిక నిర్వ హణ: గ్రామ పంచాయతీ నిధుల నిర్వహణ, ఆదాయ వనరులు, ఖర్చుల నియంత్రణ గురించి శిక్షణ ఇయ్యడం. జరిగిందిసాంకేతిక పరిజ్ఞానం: గ్రామ పంచాయతీలలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆన్‌లైన్ సేవలు, డిజిటల్ పేమెంట్స్ గురించి శిక్షణ ఇయ్యడం.జరిగిందిట్రైనింగ్ ఎందుకు ముఖ్యం అనే విషయాన్ని మాకు తెలిపారుసర్పంచ్‌ల సామర్థ్యం పెంపు సర్పంచ్‌లు వారి విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన నైపుణ్యాలను అందించడం.

**-గ్రామాభివృద్ధి గురించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో మరియు అమలు చేయడంలో సర్పంచ్‌లకు**




**సహాయం చేయడం.**

**-పారదర్శకత మరియు జవాబుదారీతనం**

సర్పంచ్‌లు వారి విధులను పారదర్శకంగా మరియు జవాబుదారీగా నిర్వహించేలా చూడడం గురించి అన్ని వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న సర్పంచ్ అందరూ పాల్గొనడం జరిగింది

# ఘనంగా కౌన్సిలర్ కేతవత్ రూప్లా గారికి సన్మానం






**దేవరకొండ** :దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురపాలక సభ్యుల సన్మాన కార్యక్రమం లో 16వ వార్డ్ కౌన్సిలర్ కేతవత్ రూప్లా గారికి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటీ మరియు సభ్యులు సన్మానం చేశారు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ను సన్మానించిన స్పోర్ట్సుఅసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటీ గారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శైలజ వెంకటేశ్వర్లు మరియు ఇతర కౌన్సిలర్ లు పాల్గొనడం జరిగింది

## తెల్కపల్లి కి నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్





**తెల్కపల్లి :** భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : తెల్కపల్లి రెవిన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో లేక సరిగ్గా ఈరోజుకు నెల రోజు లు అవుతుంది, ఇవాళ, రేపు, ఎల్లుండి ఎన్నికలకోడ్ అని నెలరోజులుగా ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టిన తరువాత ఈరోజు నూతన ఎమ్మార్వో గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు,విజయ్ కుమార్ కోడేర్ లో ఎమ్మార్వో గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు అక్కడ నుండి తెల్కపల్లి కి బదిలీ పై వచ్చారు, ఇక్కడి కార్యాలయ సిబ్బంది తో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు,సిబ్బంది శాలువా ఇచ్చి పుష్ప గుచ్చంతో అభినందనలు తెలిపారు,తెల్కపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు, ఎట్టకేలకు ఎమ్మార్వో వచ్చాడని ప్రజలు, రైతులు సంతోష వ్యక్తం చేశారు, మా భవిష్యత్ ప్రజా పాలన యాజమాన్యం, ప్రేక్షకుల నుండి నూతన ఎమ్మార్వో కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము,

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్



# పేదల పక్షాన నిలబడి, రెవెన్యూ భూముల కబ్జాలను అడ్డుకున్న బీజేపీ డిప్యూటీ సర్పంచ్.

**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్** రైతు నాయ కుడు శ్రీ సీతారాం రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేసిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడిని నిరసిస్తూ బల్మూరు మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ మరియు ప్రధాన రహదారిపై చేపట్టిన భారీ ధర్నా విజయవంతమైంది.?? ధర్నాలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా" గువ్వల బాలరాజు ప్రస్తుత ఎమ్మెల్యే వంశీకృష్ణ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అచ్చంపేట నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లుగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టని ఎమ్మెల్యే వంశీకృష్ణ .. ప్రశ్నించే నాయకులపై వ్యక్తిగతంగా ఇలాంటి దాడులను ప్రోత్సహించడం అత్యంత దారుణమని విమర్శించారు. దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయకుండా, బాధితుడైన ఉప సర్పంచ్ పైనే మర్డర్ కేసు నమోదు చేసి జైలుకు తరలించడం దుర్మార్గమన్నారు. దాడి చేసిన నిందితుడిని ఎమ్మెల్యే తన సొంత హాస్పిటల్ లో ఉంచుకొని డ్రామాలు చేస్తున్నారని గువ్వల బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.సీతారాం రెడ్డి గారిపై దాడికి పాల్పడిన వారిపై కూడా అదే మర్డర్ సెక్షన్లను పెట్టీ వెంటనే అరెస్ట్ చేయాలి.చట్టప్రకారం వారిని కఠినంగా శిక్షించాలి.అని వెల్లడించారు





# నడిగడ్డ గుట్టలపల్లి రోడ్డుకు జెసిపితో మరమ్మతులు చేసిన గ్రామ సర్పంచ్ పలుస శశికళ వామన్ గౌడ్

**- బస్సు పునరుద్ధరణకు గ్రామస్తుల విజ్ఞప్తి**





**తెల్కపల్లి :** భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :మండల పరిధిలోనినడిగడ్డ గుట్టలపల్లి మార్గంలో గుంతలమయంగా మారిన రోడ్డును గ్రామ సర్పంచ్ పలుస శశికళ వామన్ గౌడ్ ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో పూడ్చివేశారు. వర్షాల కారణంగా ఈ రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కల్వకుర్తి వయా పొలమూరు,గుట్టలపల్లి, నడిగడ్డ,తాళ్లపల్లి,కారువంగా మీదుగా తెలకపల్లికి ప్రతిరోజూ నడిచే బస్సు, రోడ్డు దెబ్బతినడంతో కొన్ని రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మార్గంపై ఆధారపడి ఉన్న పలు గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో, సర్పంచ్ శశికళ వామన్ గౌడ్ ముందడుగు వేసి జెసిపితో రోడ్డులోని గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. ప్రస్తుతం రహదారి పరిస్థితి మెరుగుప పడింది బస్సు బస్సుపునరుద్ధరణకు రోడ్డు బాగుపడిన నేపథ్యంలో, ఇంతకుముందు నడిచినట్లే మళ్లీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ గ్రామాల మీదుగా బస్సును తిరిగి ప్రారంభించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటింటికీ చేరుతున్న అభివృద్ధి, సంక్షేమం....!!

**- ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పే అందుకు సాక్ష్యం...!!!**

**- పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

డిండి మండలంలోని ఎర్రగుంట పల్లి, వావిల్ కోల్ రహమంతాపూర్,కందుకూరు, సింగరాజు,పల్లి, తవక్లాపూర్ గ్రామాలలో





నూతనంగా నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య కార్యాలయ భావన నిర్మాణ పనులకు సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.కందుకూరు స్కూల్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేసిన అనంతరం సీసీ రోడ్డును ప్రారంభించారు.సింగరాజు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శక్రుతండాలో 5.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

తవక్లాపూర్ గ్రామం నుండి వీరబోయిన వై జంక్షన్ వరకు 223.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చెర్కుపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడపాల పర్వత్ రెడ్డి గారి ద్వాదశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, పర్వత్ రెడ్డి గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ ఖా భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకం చీ=జు+ూ కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య (ఖా) భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని మహిళా సంఘాలు మరియు స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.